


ప్రజాజ్యోతి

ఆదిలాబాద్


మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 3 -11-2025 | పేజీలు: 16




# ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో ఇసుక దోపిడీ

- అనుమతులు ఒక చోట, ఇసు క తవ్వకాలు మరోచోట
- జోరుగా టైగర్ జోన్ అటవీప్రాంతంలో నుండి ఇసుకతరలింపు
- 20 ట్రాక్టర్ లు, 2 జెసిబి స్వాధీనం



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2, (ప్రజా జ్యోతి)**

ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో ఇసుక దోపిడీ జోరుగా సాగుతోంది. విచ్చలవిడిగా అటవీ ప్రాంతం నుండి ఇసుకను తరలిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ని ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక తీవ్ర కొరత ఉంది. ఇసుక రవాణా పూర్తిగా నిలిపివేయడం వల్ల గుత్తే దారులు అక్ర మార్గాలను ఎంచు కుంటున్నారు. అటవీ ప్రాంతం నుండి పెద్ద మొత్తంలో ఇసుక తవ్వకాలు జరుపుతూ రవాణా చేసుకుంటున్నారు.

మిగతా 11లో

# మంచిర్యాల పట్టణంలో పెరుగుతున్న రోడ్ల గుంతలు పట్టించుకోని అధికారులు



3లో

అవస్థలు పడుతున్న ప్రజలు,వాహనదారులు

# మురికి నీరు దాటి రావాలా?

**సారంగాపూర్ నవంబర్ 02, ప్రజా జ్యోతి**

శ్రీ అడెల్లి మహా పోచమ్మ ఆవరణలోనికి రోడ్డుపై ప్రవశిస్తున్న మురికి నీటిని చూసి పోచమ్మ నే చిదరించుకుంటుంది. నూతన ఆలయానికి చేరుకోవాలంటే ఈ మురికి నీటి దాటి రావాలి అనే చందంగా మారింది. పరిస్థితి గత మూడు సంవత్సరాల నుండి పత్రిక పరంగా గాని భక్తుల వినతిలని గాని పట్టించుకోకుండా అధికారులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగే ఈ ప్రతిష్టాపన మహోత్సవానికి మంత్రులు కూడా రానున్నారు. ఆ సమయంలోను అదేవిధంగా మురికి కాలువతోనే మరి స్వాగతం పలుకుతారమో చూద్దాం?.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల ,2,నవంబర్ (ప్రజాజ్యోతి ): సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని, మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆ నిషేధాజ్ఞలు 1,నవంబర్ ,2025 నుండి 1-డిసెంబర్ ,2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని, చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించామని, వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 1,నవంబర్ 2025 నుంచి 1,డిసెంబర్,2025 వరకు కొనసాగుతాయన్నారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు .రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు....రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ఱ% )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఎ) %à% ( బి ), %à% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ %×% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం 1,నవంబర్ 2025 ఉదయం 6 నుంచి 1,డిసెంబర్,2025 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుందన్నారు . . రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# ఐఎన్టియుసి సెంట్రల్ కార్యదర్శిగా భరపతి మారుతి



మంచిర్యాల ,2,నవంబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన భరపతి మారుతి ని ఐఎన్టియుసి సెంట్రల్ కార్యదర్శిగా ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ మినిమంవేజెస్ చైర్మెన్ బి జనకప్రసాద్ నియమించారు. ఈ మేరకు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్రావు సమక్షం లో భరపతి మారుతి నియామక పత్రాన్ని జనకప్రసాద్ చేతుల మీదుగా తీసుకున్నారు . ఈ సందర్భంగా ఐఎన్టియుసి సెంట్రల్ కార్యదర్శిగా నియమితులైన భరపతి మారుతి మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనకప్రసాద్ కు సహకరించిన సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్,శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్కగా నిర్వర్తించి కార్మికులకు ఎటువంటి సమస్య వచ్చిన నా వంతుగా కృషి చేయనున్నాట్లు తెలిపారు. నాతో కానీ ఎడల నా పై వారికి దృష్టి కి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కరిచే దిశగా ప్రయత్నం చేస్తానని ,అలాగే ముఖ్యంగా యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే రోజుల్లో యూనియన్ గెలుపులో ముఖ్య భూమిక పోషిస్తా న్నారు . ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు జెట్టి శంకర్ రావు , కంపెల్లి సమ్మయ్య, ,జీవన్ జోయల్, ఏరియా బదిలీ వర్కర్ ఇంచార్జి తోకలు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం లో మంచిర్యాల బిఆర్ఎస్ నాయకులు

మంచిర్యాల ,2,నవంబర్ (ప్రజాజ్యోతి ):జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం లో మంచిర్యాల జిల్లా నాయకులు పాల్గొంటున్నారు . ఎన్నిక ప్రచారం లో భాగంగా ఆదివారం రెహ్మత్ నగర్ డివిజన్ లోని ఇందిరా నగర్ ఫేస్ -2 లో సందర్శించి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ అలాగే ప్రచార విధివిధానాల పైన నాయకులూ ఆరా తీశారు . ఈ ప్రచారం లో చెన్నూర్ మాజీ శాసనసభ్యులు, మంచిర్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ ,బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లానాయకులు నడిపెల్లి విజిత్ రావ్ ,తదితరులు పాల్గొన్నారు .





# ఘనంగా పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి జయంతి వేడుకలు.

జన్నారం,నవంబర్2(ప్రజాజ్యోతి): అఖిల భారత విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున శ్రీ మద్విట్ విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 417 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభావవంతమైన కాలజ్ఞానం బోధించి, సకల జనుల హితం కోరిన గొప్ప సంఘసంస్కర్త, భవిష్యత్ దర్శి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షుడు గురవయ్య, ప్రధాన కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్, ఇందూరి శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పలు సమస్యలను పరిష్కరించాలి

మంచిర్యాల ,2,నవంబర్ (ప్రజాజ్యోతి ): సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పలు సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా సీనియర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్కే- 6 కాలనీలో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశంను నిర్వహించారు . ఈ సమావేశంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ, గత 26 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువు భత్యంతో కూడిన పెన్షన్ ను 50 శాతానికి పెంచాలని అధికారులకు మాదిరిగానే విశ్రాంత ఉద్యోగులకు కూడా సిపిఆర్ఎంఎస్ మెడికల్ హెల్త్ కార్డు 25 లక్షల వరకు వైద్య ఖర్చులను అందించాలని కోరారు . అదేవిధంగా 2016 నుంచి పెరిగిన గ్రాడ్యుటి 20 లక్షలు విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని, ఏరియా హాస్పిటల్ లో ఉచితంగానే వైద్యం అందించాలని , సింగరేణిలో మారు పేర్లు సరి చేయాలని, మెడికల్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని,తదితర విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఈ సమావేశం డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య , సీనియర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు ఏ గంగయ్య ,నాయకులు బెక్కెం రాములు , భూపతి మల్లయ్య, బి కొమురయ్య, ఏ పోశం , కే బుగ్గయ్య జి బుచ్చయ్య, కె చారి , లచ్చయ్య , దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల పట్టణంలో పెరుగుతున్న రోడ్ల గుంతలు పట్టించుకోని అధికారులు



**మంచిర్యాల ,2,నవంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లాగా మారిన తరువాత పట్టణం శరవేగంగా మారిపోతున్నది. భవన నిర్మాణాలు, ఇతర షాపులు పెరిగి పోయాయాయి . ఆటోలు,ద్విచక్ర వాహనాలు, కార్లు ఇతర వాహనాల సంఖ్యా విపరీతంగా పెరిగింది . వీటి కారణంగా దాంతో పట్టణం లోని పలు చోట్ల ముఖ్య ప్రాంతాల్లో రోడ్లు ఖరాబు అయ్యాయి .రోడ్ల మద్య ,చివర ప్రాంతాల్లో పెద్ద పెద్ద గుంతలు పడటం, వాటిని సంబంధిత అధికారులు పట్టించుకో కపోవడం తో ప్రజలు,వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు .ఎప్పుడో ఒకసారి ఖరాబు అయిన గుంతలను పూడ్చుతున్నా కూడా చట్టిన పనిలో నాణ్యత లేక కథ మళ్ళీ మొదటికి వస్తున్నది . ఈ విషయంలో లోపం మరమ్మత్తులు చేపిస్తున్న అధికారులదా లేక మరమ్మత్తు పనులు చేసిన గుత్తే దారుదా విచారణ జరిపితే కాని తేలని చిక్కుముడి గా మారింది . ఇదిలా ఉంటె పుండు మీద కారం చల్లినట్లు కురుసున్న భారీ వర్షాల కారణంగా కూడా రోడ్డు చెడిపోయి రాకపోకలకు భయాన్ని కలిగిస్తున్నాయి . ఉదాహరణకు గుంత లు పడిన మంచిర్యాల హమాలి వాడకు వెళ్ళే రైల్వే అండర్ బ్రిడ్జి రహదారికి మరమ్మత్తు పనులు చేపట్టి గుంతలను మున్సిపల్ సిబ్బంది ఆద్వర్యం లో పూడ్చారు .బాగానే ఉన్నది అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే, సిమెంట్ ,కంకర తో పనులను చేశారు. హమాలి వాడకు వెళ్ళే రైల్వే అండర్ బ్రిడ్జి అవతలి వైపు ఖరాబు అయిన పెద్ద గుంతను కూడా పూడ్చారు. అయతే అది మరునాడే చెడిపోయి పెద్ద గుంత గా అయ్యింది . దీన్ని తప్పించుకుంటూ వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు . అదే విధంగా ఇక్కడి నుంచి కొంచెం ముందు దూరంలో ఈ రోడ్డుకే అనుబంధ గా ఉన్న రోడ్డు ఒక వైపు సుర్యనగర్ , మరొక వైపు బి జోన్ వెళ్ళే రైల్వే పక్కన ఉన్న ఈ దారి మూల మలుపు పెద్ద పెద్ద గుంతల మయంగా మారింది .ప్రతి రోజు వందలాది మంది వాహనదారులు ఇది దాటి ప్రయానింఛి దాటాలంటే గుర్రం లేదా ఒంటె ల మీద ఎక్కి ఊగుతూ ప్రయనినస్తు వెళ్తున్నట్లు ఉండి . ఇక్కడ చినుకు పడితే చిత్తడే . ఆ గుంతలల్లో నీరు నిలవడం తో వాహన దారుల ప్రయాణం మరీ భయంకరంగా మారింది . ఇక్కడ ఏదో తూతూ మంత్రంగా కాకుండా యుద్ధ ప్రాతి పదికన శాశ్వత రోడ్డును వెయ్యాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు . అలాగే పట్టణం లో మార్కట్ రోడ్డు ,రాంనగర్ పై ఓవర్ బ్రిడ్జి ఇరువైపులా , ముకరం చౌరస్తా ఇతర ప్రాంతాల్లో రోడ్డులకు పెద్ద పెద్ద గుంతలు పడి దర్శనం ఇస్తున్నాయి . మంచిర్యాల మున్సిపాలిటి నుంచి కార్పోరేషన్ అయిన నేపద్యం లో రవాణ సౌకర్యం మరింత సౌకర్యవంతగా ఉండాలి . కాని ముఖ్య సౌర్యం అయిన రోడ్లను బాగు చెయ్యాల్సిన బాద్యతను అధికారులు, ప్రజా ప్రతినిధులు విస్మరించడం ఎంతవరకు సంజసమనే ప్రశ్నలు ప్రజల వద్ద నుంచి, వాహనదారుల నుంచి వస్తున్నాయి. వీటికి మరి బాధ్యులెవరు . ఏది ఏమైనా త్వరగా పట్టణంలో చెడిపోయిన అన్ని ప్రాంతాల్లో నాణ్యత ప్రమాలతో కూడిన రోడ్డని, రోడ్ల మరమ్మత్తు పనులను చేపట్టి , గుంతలను పూడ్చి ప్రజల ,వాహనదారుల కష్టాలను తీర్చాల్సిన అవసరం ,ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు

# సింగరేణి కార్మికుల పలు సమస్యల పరిష్కారం కోసం

**పోరు బాటకు సిద్ధమవుతున్న గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ**



**మంచిర్యాల ,2,నవంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ కార్మికుల పలు సమస్యల పరిష్కారం కోసం ఆందోళ పేరున పోరుబాటకు సిద్ధమవుతున్నది. ఈ మేరకు ప్రచారాన్ని కూడా చేపట్టింది. కార్మికుల సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ , ఏఐటీయూసీ చేస్తున్న చర్చల పట్ల సింగరేణి యాజమాన్యం ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్న కారణంగా సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గం ఆందోళన బాట పట్టక తప్పడం లేదని ఏఐటీయూ గుర్తింపు సంఘం ప్రచారం చేస్తోంది. ఆందోళనలో భాగంగా ఈనెల 6న గురువారం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్ ల వద్ద ధర్నాలను నిర్వహించనున్నారు . అదేవిధంగా ఈనెల 8 న శనివారం అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద సాయంత్రం ధర్నాలను చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇక డిమాండ్ల పరంగా చూస్తే.. మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి పాత పద్ధతిలో ఇన్వాల్యుడేషన్ చేయాలని, మెడికల్ ఫిట్ అయి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారసులు అనగా డిపెండెంట్ లకు నియామక పత్రాలనుదవెంటనే అందజేయాలని, సింగరేణి ఉద్యోగులకు సొంత ఇంటి పథకము ను అమలు చేయాలని గుర్తింపు సంఘం కోరుతోంది. అలాగే అలవెన్స్ లపై అనగా పర్క్స్ పై విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ ను కోల్ ఇండియాలో ఇస్తున్న మాదిరిగా యాజమాన్యమే భరించి ఉద్యోగులకు చెల్లించాలని, వీకే కోల్ మైన్ , అలాగే జేకే ఎక్స్టెన్షన్ ఓసీ లను పర్మినెంట్ ఉద్యోగులతో నడిపించాలని, మారు పేర్లతో ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి ఆ కారణంగా డిపెండెంట్ ఎంప్లాయ్ మెంట్ ను నిరాకరించిన ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగానికి అనుమతించాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసి డిమాండ్ చేస్తున్నది . అలాగే డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరొకసారి ఒక అవకాశం ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150 మస్టర్లు చేయాలనే నిబంధన సర్కులర్ ను వెంటనే ఉపసంహరించాలని, దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ ఇంటర్నల్ పరీక్షను వెంటనే నిర్వహించాలని కోరుతున్నామని, ఈ డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని లేకుంటే ఈ డిమాండ్ల సాధన కోసం జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ కార్మికులకు విజ్ఞప్తి చేసింది.




# అటవీశాఖ ఆధ్వర్యంలో రోటీగూడ గ్రామంలో సోదాలు

**కట్టె కోత మిషన్లు ఫర్నిచర్ స్వాధీనం**

**జన్నారం,నవంబర్2(ప్రజాజ్యోతి):** విశ్వసనీయ సమాచారం మేరకు జన్నారం మండలంలోని రోటి గూడ గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సోదాలు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు తాళ్లపేట ,ఇంధనపెల్లి రేంజ్ అధికారులు సుష్మారావు, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రోటి గూడ గ్రామంలో సోదాలు నిర్వహించగా పాలజి సుధాకర్, పాలజి భాస్కర్ ల ఇంట్లో సోదాలు జరపగా రెండు కట్టెకోత మిషన్లు(3 హెచ్ పి) మరియు రూపాయలు 24,500 విలువైన ఫర్నిచర్ స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ కలప రవాణా చేసిన, నిలువ ఉంచిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ సోదాలలో డిఆర్ఓ లు సాగరిక, పోషమల్లు ,ఎఫ్ ఎస్ ఓ లు శంకర్, నరేష్, రవి, బీట్ అధికారులు రహీముద్దీన్, సాయి, రవికిరణ్, అనిత, జ్యోతి, కృష్ణమూర్తి, రుబీనా, వెంకటేష్ లవన్ బేస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**జన్నారం,నవంబర్2(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య, మచ్చ గంగమలు మరియు కమ్మల సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. కరీంనగర్ అపెక్స్ హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ భరత్ గ్రామస్తులకు ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం నిర్వాహకులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, బోడ గోవిందు, కండ్లే చంద్రయ్య, వాసాల భాస్కర్, మహేష్, బాపురావు తదితరులు పాల్గొన్నారు






## సిఫాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ చేత నూతన గృహ నిర్మాణ స్లాబ్ పనుల ప్రారంభం

**ఆసిఫాబాద్, నవంబర్ 2 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ ఆదివారం నూతన ఇంటి నిర్మాణ స్లాబ్ పనులను శుభారంభం చేశారు. సంప్రదాయం ప్రకారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,నిజాం, వేణుగోపాల్ రెడ్డి బాలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడ్ మారుతీ , గ్రామ స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, "ప్రజల అభివృద్ధి కోసం ప్రతి ఇంటి నిర్మాణం సక్రమంగా పూర్తవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గృహ నిర్మాణ పథకాలకు మరింత వేగం తీసుకువస్తాం," అని అన్నారు. స్థానికులు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ, తాము ఎప్పుడూ ఆయనకు మద్దతుగా ఉంటామని తెలిపారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి టి జి డబ్ల్యు డబ్ల్యు సి ఆర్థిక సహాయం.

**జన్నారం, నవంబర్2(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కరాజుల రాజేందర్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్ళాడు ఆయన నిరుపేద కుటుంబానికి చెందిన వాడని తెలుసుకున్న జన్నారం మండల తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున రూపాయలు 12,000 ఆర్థిక సహాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపకులు కల్లెడ భూమయ్య ,మాదాసు రమేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించడానికి తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. వైద్య సహాయ నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితికి ఆ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో గ్రామ సిరికొండ వెంకటేష్,ఉపాధ్యక్షుడు మురుకుంట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# జనసంద్రమైన గూడెం గుట్ట



-భారీగా తరలి వచ్చిన భక్తులు

-వ్రతాలు ఆచరించిన 905 మంది దంపతులు



**దండేపల్లి,నవంబర్ 2(ప్రజాజ్యోతి) :** తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. కార్తీక మాసం ఏకాదశి కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో మార్మోగింది.ముందుగా పక్కనే ఉన్న గోదావరి నదిలో స్నానం ఆచరించి గుట్టకు వచ్చి మొక్కును చెల్లించుకున్నారు. సుమారు 905 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీప దానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు చలవ పందిర్లు ప్రత్యేక క్యూ లైన్లు అన్ని చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది విధులు నిర్వహించరు. దండపల్లి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహనాలు నియంత్రణ,బందోబస్తు ఏర్పట్లను నిర్వహించారు.

## సోషల్ వెల్ఫేర్ ఔట్సోర్సింగ్ వార్డెన్ల తొలగింపుపై ఆగ్రహం

సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలి!

**ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సామాజిక సంక్షేమ (సోషల్ వెల్ఫేర్) హాస్టళ్లలో సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్ విధానంలో విధులు నిర్వర్తిస్తున్న వందలాది మంది వార్డెన్లను ఒక్కసారిగా తొలగించడం పెద్ద సంచలనంగా మారింది. పేద కుటుంబాలకు చెందిన ఈ ఉద్యోగులు ప్రస్తుతం నిరాశ్రయ స్థితికి చేరుకుని తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తక్కువ వేతనాలతోనూ, ఎలాంటి భద్రతా హామీ లేకుండానూ విద్యార్థుల సంక్షేమం కోసం రాత్రింబగళ్లు కష్టపడి పనిచేసిన వార్డెన్లు ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంతో వీధులపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. "పేదలకు న్యాయం చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి గారు ఇప్పుడు పేదల కడుపులో మంట రేపుతున్నారు. ఏళ్ల తరబడి సేవ చేసిన మాకు ఇది పెద్ద ద్రోహం" అని బాధిత వార్డెన్లు కన్నీటి కళ్లతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, "ఔట్సోర్సింగ్ సిబ్బందిని రక్షించాలన్న హామీని ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. విద్యార్థుల భవిష్యత్తుతో పాటు వేల కుటుంబాల జీవనాధారం సైతం ప్రమాదంలో పడింది" అని తీవ్రంగా విమర్శించారు. "సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు తప్పవు" అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో సిటీ వర్కర్లు, వార్డెన్లు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి నిరసనలకు సిద్ధమవుతున్నారు. ఈ విషయం సీఎం దృష్టికి వెళ్లగా, త్వరలో సమీక్ష నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## దట్టమైన అడవుల్లో మతి స్థిమితం లేని గౌత్రే తులసి రామ్

- పట్టుకొని బార్బర్ తో గుండు గీంచి తనచేత్తో స్నానం చేయించి నూతన వస్త్రాలు,టోపీ తొడగించి
- భోజనం చేయించి కుటుంబ సభ్యులకు అప్ప జెప్పిన అటవీ శాఖ సెక్షన్ అధికారి మోహన్ రావు

**సిర్పూర్ (టి) నవంబర్ 2, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇటిక్యాల పహాడ్ గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని గౌత్రే తులసీరామ్ ఫారెస్ట్ రేంజ్ పరిధి లోని దట్టమైన అడవుల్లో తిరుగు తూ ఫారెస్ట్ సెక్షన్ అధికారి మోహన్ రావు కు పట్టుబడ్డారు. సిర్పూర్(టి)ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పెద్దపులి అంచారిస్తున్న తరుణం లో అటవీ జంతువుల నుండి ఎలాంటి దుర్ఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా మతిస్థిమితం లేని గౌత్రేతులసిరామ్ ను దట్టమైన అడవి నుండి తీసుకోవచ్చిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి మోహన్ రావు వారిని బార్బర్ తో వారిని గుండు గీయించి గ్రామ సమీపంలోని వాగులో తన చేత్తో స్నానం చేయించి నూతన వస్త్రాలు,క్యాప్ కొనుగోలుచేసి భోజనం చేయించి ఇటిక్యాలపహాడ్ గ్రామంలోని వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పా రు.అనంతరం ఫారెస్ట్ సెక్షన్ అధి కారి మోహన్ రావు







మాట్లాడుతూ మతిస్థిమితం లేని తులసి రామ్ ను తల్లిదండ్రులకు అప్పజెప్పి ఇతన్ని జాగ్రత్తగాచూసుకోవాలని బయట వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని,అడవిలో పెద్దపులి సంచారిస్తుందని,బయట తిరగకుండా చూసుకోవాలని వారి కుటుంబ సభ్యులతో అన్నారు. అటవీ జంతువుల వల్ల ఎలాంటి దుర్ఘటన చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలో భాగంగా అత నికి అతని కుటుంబ సభ్యులకు అప్పజెప్పామని ఫారెస్ట్ సెక్షన్ అధికారి మోహన్ రావు రావు తెలిపారు.

# శ్రావణి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటాలు కొనసాగుతాయి...

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మాలీ సంఘం భవనంలో తలండి శ్రావణి కుటుంబాన్ని ఆదుకోవాలని, కుల వివక్షత పోరాట సంఘం (కె.వి.పి.ఎస్) జిల్లా కార్యదర్శిదుర్గం దినకర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం

**వాంకిడి,నవంబర్ 02(ప్రజాజ్యోతి ):** కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో , దహెగాం మండలం, గెర్రె గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ తలండి శ్రావణి (21 సంఎ), అదే గ్రామం బీసీ కులానికి చెందిన శివార్ల శేఖర్ 2024 అక్టోబర్ 10న బెల్లంపల్లిలో ప్రేమ వివాహం చేసుకున్నారు. శేఖర్ తండ్రి శివార్ల సత్తయ్య, వారి కుటుంబ సభ్యులు ఈ కులాంతర వివాహాన్ని అంగీకరించలేదు. దీనితో ఈ జంట శ్రావణి తండ్రి చెన్నయ్య ఇంట్లోనే కాపురం ఉంటున్నారు.


ఈ నెల 18న ఉదయం 11 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో శ్రావణి మామ శివార్ల సత్తయ్య వారి కుటుంబ సభ్యుల (శివార్ల కుమార్, శివార్ల కవిత) తో కలిసి 9 నెలల నిండు గర్భిణీ అని కూడా చూడకుండా శ్రావణి కడుపులో, మర్మాంగంలో కత్తితో పొడిచాడు. ప్రాణభయంతో పరుగెత్తిన శ్రావణిని వెంటాడి గొడ్డలితో తల నరికి నడి వీధిలో హత్య చేశాడు. బిడ్డకు జన్మనివ్వకూడదనే తలంపుతోనే ఈ కుల దురహంకార హత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో శ్రావణి భర్త శేఖర్తో సహా హత్యకు పథకం పన్ని శ్రావణి తల్లిదండ్రులను ఉదయాన్నే పొలం పనుల పేరుతో బలవంతంగా వాహనంలో తీసుకెళ్ళాడు. ఈ కుల దురహంకార హత్య జరిగి 15 రోజులు గడుస్తున్నా జిల్లా కలెక్టర్ గానీ, ఎస్పీ గానీ ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 25న నాతో పాటు, మా పార్టీ ప్రతినిధి బృందంతో వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించాం. శ్రావణిది ఇల్లు, భూమి లేని నిరుపేద కుటుంబం. తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపించి, శ్రావణి మామ శివార్ల సత్తయ్య, భర్త శివార్ల శేఖర్, మరియు కుటుంబ సభ్యులైన శివార్ల కుమార్, శివార్ల కవితలపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం తల్లీ, బిడ్డలను హత్య చేసిన కేసు నమోదు చేయాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి 6 నెలల్లో శిక్షించాలి. బాధిత కుటుంబానికి రు.25 లక్షల ఎక్స్గ్రేషియో,



5 ఎకరాల భూమితో పాటు, ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలి. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం యివ్వాలి. అలాగే జిల్లా కలెక్టర్, ఎస్పీ వెంటనే ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 140 పైగా కుల దురహంకార హత్యలు జరిగాయి. ఇవి ఇంకా కొనసాగే ప్రమాదకర పరిస్థితులున్నాయి. కావున ఇలాంటి దారుణాలను అరికట్టేందుకు ప్రభుత్వమే అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, కుల, మతాంతర వివాహితుల రక్షణ చట్టం తీసుకరావాలని, ఇందుకోసం జిల్లాలో ఉన్న మానవతావాదులు ప్రజాస్వామిక వాదులు మానవ దృక్పథవాదులు బుద్ధి జీవులు అందరూ శ్రావణి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ ఈనెల 4న జిల్లా కలెక్టరేట్లో వినతి పత్రాలు ఇవ్వాలని కోరుతూ మరియు ఈ నెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం కోరింది ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సోయం చిన్నయ్య నరసింగరావు మిట్టపల్లి జయరాం ఆత్మకూరు చిరంజీవి నంది పద్మ గుడిసెల కార్తీక్ జె రాజేందర్ వెలిశాల క్రిష్ణమాచారి, నికోడే రవీందర్ శంకర్ రాజు మారుతి మోతి రామ్ టీకానంద్ రాజకుమార్ మహేష్ నిఖిల్ కోటేశ్వర్ పాల్గొన్నారు.

## కర్జెల్లి ఓంకార ఆశ్రమం, శ్రీ రాధాకృష్ణ మందిర,ముఖ ద్వారము ప్రారంబోత్సవము.

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా :** చింతల మానేపల్లి మండలం లోని కార్జెల్లి గ్రామం లో గల ఓంకార రాధాకృష్ణ మందిరం కలదు. .ఈ ముఖద్వారమునిర్మాణము కొరకు బాలాజీ అనుకోడా వాస్తవ్యులు జునగరి శంకర్, సుశీల, జున్నగరాములు, కళ్యాణ్ దాతలుగా నిలిచి నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇటువంటి కార్యక్రమాలు, ఆశ్రమం అభివృద్ధికి పాల్పడుతున్నారనిపలువురు అభినందనలు తెలిపారు. కార్తీక్ మాసం లో ముఖ ద్వా రాం వేద పండితులచే పూజలు చెసిబృదావన్ రాములుచే ప్రారంభించామని, గ్రామ భక్తులు తెలిపారు. ఆశ్రమం ముఖద్వారా నిర్మాణం దాతలను శాలువాతో



సత్కరించారు.ఈ కార్యక్రమంలో మానేపల్లి ఎస్సై, ఇస్లావత్ నరేష్, గ్రామస్తులు, మహిళలు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తులసి కళ్యాణం

**దండేపల్లి, నవంబర్2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం సాయంకాలం గోధులిక ముహూర్తమున తులసి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన ఆరాధన తదితర పూజలు నిర్వహించి కళ్యాణన్ని వైభవంగా నిర్వహించరు.ఈ కార్యక్రమంలో అర్చకులు రఘు స్వామి, సంపత్, ఆంజనేయ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో ఉండని పంచాయతీ కార్యదర్శులు??

సిఐటీయు మండల కన్వీనర్ కూటికేల ఆనంద్ రావు



**ఆసిఫాబాద్ నవంబర్ 2 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్జిల్లా కేరమేరి మండలం లోని పంచాయతీ కార్యదర్శులు గ్రామాల ప్రజలకు అదుబాటులో ఉండటం లేదు అని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అనిసిఐటియు మండల కన్వీనర్ కూటికేల ఆనంద్ రావు అన్నారు గ్రామ సచివాలయాల్లో ఉండాల్సిన సెక్రటరీలు గ్రామం సచివాలయంలో కంటే హెడ్ క్వార్టర్లనే ఎక్కువగా ఉంటున్నారు గ్రామ పంచాయతీ సెక్రెటరీగా గ్రామపంచాయతీలో ఉండాలే కానీ కెరమెరి లోనే ఎక్కువగా ఉంటారు మరి గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారం ఎప్పుడు జరుగుతుందో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది గ్రామలలో సమస్యలు చాలా ఉన్నాయి ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి గ్రామ పంచాయతీకి వెళ్తే అక్కడ సెక్రెటరీలు ఉండడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శులు గ్రామం పంచాయతీ లో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామ పంచాయతీలని విజిట్ చేయాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం ఉదయం 10 గం నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామాల్లో ఉండాల్సిన అధికారులు ఉండడం లేదని వాపోతున్నారు దీనికి అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణమని అంటున్నారు

# గ్రామాల్లో కనిపించని పంచాయతీ కార్యదర్శులు ప్రజల్లో ఆగ్రహం

**ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ :** కేరమేరి మండలంలో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం తీవ్రస్థాయికి చేరింది. ప్రజలకు సేవలు అందించాల్సిన గ్రామ సచివాలయాలు ఇప్పుడు తాళం వేసిన భవనాల్లా మారాయని సిఐటియు మండల కన్వీనర్ కూటికేల ఆనంద్ రావు మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ "ప్రజలు పనుల కోసం గ్రామ సచివాలయాలకు వెళ్తే, అక్కడ సెక్రటరీలు కనిపించరు. హెడ్క్వార్టర్లో కూర్చుని జీతాలు తీసుకోవడమే వారి పని అయిపోయింది. ఇది ప్రజలతో ఆటలాడటమే. గ్రామాల అభివృద్ధిని పక్కన పెట్టి సొంత సౌకర్యాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు" అని విమర్శించారు. ఆయన ఆగ్రహంతో చెప్పారు "ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయాల్లో ఉండటం వారి కర్తవ్యం. కానీ కొందరు ఈ నియమాన్ని తుంగలో తొక్కుతున్నారు. ప్రజల సమస్యలపై స్పందించని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఉద్యమాలు తప్పవు" అని హెచ్చరించారు. ఆయన పేర్కొన్నారు "ఆధార్ అప్డేట్, పాస్బుక్ ధృవీకరణ, పన్ను చెల్లింపులు, ధృవీకరణ పత్రాలు వంటి సాధారణ పనులకే ప్రజలు రోజులు గడపాల్సి వస్తోంది. ఇది ప్రజా పరిపాలనపై నేరుగా చెయ్యి వేసినట్లే. సచివాలయాల్లో లేని కార్యదర్శులను వెంటనే సస్పెండ్ చేయాలి. లేకుంటే సిఐటియు పోరాటానికి సిద్ధమవుతుంది" అని కూటికేల ఆనంద్ రావు గట్టిగా హెచ్చరించారు.

## మరోసారి కొత్త ఓటర్ల నమో దుకు ఈసీ ఆదేశాలు

**బజార్ హత్నూర్, నవంబర్ 2(ప్రజా జ్యోతి):** తెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తులో భాగంగా గ్రామ పంచాయతీ వార్డుల వారీ ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్లను మరోసారి నమోదు చేయాలని ఎస్ఈసీ శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. గత నెల 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండి, కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించే శాసనసభ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో ఈ నెల 15 వరకు నమోదయ్యే గ్రామీణ ఓటర్లను 'స్థానిక' ఎన్నికల ఓటర్ల జాబితాలో చేర్చాలని సూచించింది. ఎన్నికలు వాయిదా పడినా, మళ్లీ నిర్వహించాల్సి వస్తే ముందు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

## నవంబర్ 10 11 12 తేదీల్లో వరంగల్ లో పిడిఎస్యు మహా సభల పోస్టల్ ఆవిష్కరణను జయప్రదం చేయాలి

✦ బి.సి హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో మహాసభల ఆహ్వాన పోస్టల్ విడుదల

✦ పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జలజంపుల తిరుపతి



**సిర్పూర్ (టి) నవంబర్ 2, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పిడిఎస్యు బీసీ హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10 తేదీ నుండి 12వ తేదీ వరకు రంగంలో నిర్వహించే రాష్ట్ర మహాసభల పోస్టర్లను పిడిఎస్యు నాయకులతో కలిసి ఆవిష్కరిం చిన తలపెట్టిన జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి అనంతరం వారు మాట్లాడుతూ! రాష్ట్ర 23వ మహాసభలను జయ ప్రదం చేయుటకు ఆహ్వాన సం ఘం పోస్టల్ విడుదల చేసిందని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్క రించడంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలం బిం చిన వ్యతిరేక విధానాలనే నేడు అధికారంలో ఉన్నటువంటి కాం గ్రెస్ ప్రభుత్వం అవలం బిస్తున్న టువంటి పరిస్థితి పూరించిందని అన్నారు.అందులో భాగంగానే విద్యార్థులకు సంబంధించినటు వంటి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీరియంబర్స్మెంట్ దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా 2800 కోట్లు పెండింగ్లో ఉన్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. వీటన్నిటిని కూడా సకాలంలో విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చిన్న చూపు చూస్తుందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు ప్రభుత్వంతో చర్చలు నిర్వహించి సంపూర్ణ బంద్ ప్రకటించాక వారి తో చర్చల పేరుతో కాలయాపన చేసి విడుదల చేస్తామన్నటువంటి బడ్జెట్ను విడుదల చేయక పోవ డంతో విద్యా సంస్థలను మూసి వేసే స్థితిలో ఉన్నాయని అని అన్నారు. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా చదువుకుంట ఎన్నటువంటి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని చెప్పి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్యు ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పిడిఎస్యు పట్టణ నాయకులు సమీర్ హాస్టల్ కమిటీ సభ్యులు సుమంత్, కృష్ణ సాయి తేజ గణేష్,రవితేజ,కేశవ్, మహేష్,శ్రీకాంత్ కార్తీక్,సతీష్ జస్వంత్, ఆదర్శ్, కార్తీక్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి తీర్చాలి, అభ్యాసం నిలబెట్టాలి

**బజార్ హత్నూర్, నవంబర్ 2(ప్రజా జ్యోతి):** జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అవసరం, అమలు, ఆర్థిక మార్గాలు పాఠశాల దాటి కళాశాలకు మధ్యాహ్న భోజనం ఎప్పుడు వస్తుంది?భారతదేశంలో మధ్యాహ్న భోజన పథకం అనేది (%వీ-ాశీంష్ణుఅ%) విద్యార్థుల పోషకాహారం, హాజరు, ఫలితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఇది చట్టబద్ధ హక్కుగా అమలవుతుండగా, తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా 9 నుంచి10వ తరగతులకూ విస్తరించింది. అయితే ఇంటర్మీడియట్ దశ (11%-%12 తరగతులు) లో విద్యార్థులు ఈ సౌకర్యానికి దూరమవుతున్నారు. ఇదే దశలో అధిక డ్రాప్అవుట్లు, పోషకాహార లోపాలు కనిపిస్తుండటం ఆందోళన కర విషయం.

**ఇంటర్ దశలో ప్రత్యేక సవాళ్లు**

- పోషకాహార లోపం: %చీఖీనూ%-5 సర్వే ప్రకారం 15%-%19 ఏళ్ల అమ్మాయిలలో 60% మరియు అబ్బాయిలలో 30% రక్తహీనతతో బాధపడుతున్నారు.
- ఆర్థిక ఇబ్బందులు: బడుగు బలహీన దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద గ్రామీణ అణగారిన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా చదువుతున్నారు.
- హాజరు సమస్యలు: తండాలు గూడెంలు మరియు చిన్న ఊర్ల నుంచి వస్తున్న విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎక్కువగా ప్రవేశాలు తీసుకుంటున్నారు. ఇక మండల కేంద్రం నుంచి వచ్చే విద్యార్థులు భోజనం కోసం ఇంటికి వెళ్లి తిరిగి కాలేజీకి రాని పరిస్థితులు తరచుగా కనిపిస్తున్నాయి.
- డ్రాప్ అవుట్ ప్రభావం: మధ్యాహ్న భోజనం లేకపోవడం వలన చదువుకు దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

**చట్టం ఏమి చెబుతోంది?**

జాతీయ ఆహార భద్రత చట్టం (2013) ప్రకారం మధ్యాహ్న భోజనం హక్కు 8వ తరగతి వరకు మాత్రమే.అయితే రాష్ట్రాలకు అధికారం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9 మరియు 10 తరగతులకు స్వయంగా నిధులు కేటాయించి విజయవంతంగా నిర్వహిస్తుంది. అదే విధంగా 11 మరియు 12 తరగతులకూ విస్తరించడాన్ని చట్టం అడ్డుకోదు.అంటే ఇది కేవలం రాజకీయ సంకల్పం, ఆర్థిక ప్రాధాన్యత మీద ఆధారపడి ఉంది.

**ఆర్థిక వెసులుబాటు - నిధులు ఎక్కడి నుండి?**

1. రాష్ట్ర బడ్జెట్ ప్రత్యేక నిధి: పాఠశాలల తరహాలో ఇంటర్ విద్యార్థులకు కూడా బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలి.
2. %జూ=% ఫండ్స్: కంపెనీల సామాజిక బాధ్యతల నిధులనుంచి విద్యార్థులకు ఉపకార వేతనాల రూపంలో అందిస్తూ మేనేజ్మెంట్ హాస్టల్స్ నిర్వహిస్తూ విద్యార్థుల ఆకలి తీర్చవచ్చు.
3. ఎన్జీఓ భాగస్వామ్యం: అక్షయపాత్ర వంటి కేంద్రీకృత వంటశాలల సహాయం తీసుకోవచ్చు.
4. ఉన్న వసతుల వినియోగం: జిల్లా పరిషత్ పాఠశాలల, సంక్షేమ విద్యాసంస్థల హాస్టల్ వంటశాలలను జూనియర్ కళాశాలలతో అనుసంధానం చేసుకోవచ్చు.
5. మెను పునర్వ్యవస్థీకరణ: మిల్లెట్స్, పప్పులు, ఆకుకూరలతో తక్కువ ఖర్చులో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందజేయవచ్చు.

**అమలు - నాణ్యత -పారదర్శకత**

- ఫుడ్ సేఫ్టీ పర్యవేక్షణ: ఆహార నాణ్యత కొరకు ఇంటర్మీడియట్ కాలేజీలకు సంబంధించి ఒక ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను నిర్మించుకోవచ్చు. లేదా ఉన్న వ్యవస్థతో ఆహార పరీక్షలు, నాణ్యత నియంత్రణ చేసుకోవచ్చు.
- గ్రీన్ చానెల్ పేమెంట్స్: గ్రీన్ ఛానల్ పేమెంట్స్ ద్వారా బకాయిలు పేరుకుపోకుండా నేరుగా చెల్లింపులు చేయవచ్చు.

డిజిటల్ మానిటరింగ్: విద్యార్థుల యొక్క బయోమెట్రిక్ హాజరు, ముఖ గుర్తింపు హాజరు మరియు ఈ-బిల్లింగ్ వలన వృధాని అరికట్టవచ్చు.

## గురుడుపేట గ్రామ రామిల్లా కృష్ణమూర్తి కనబడుట లేదని,కౌటాల ఎస్సై కు పిర్యాదు... రామిల్ల బయక్క.



**చింతల మానేపల్లి:నవంబర్ 03,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కేంద్రంలో 2025నవంబర్ 2న, ఉదయం 11:00 గంటలకు, డి. చంద్రశేఖర్, సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కౌటాలా పోలీస్ స్టేషన్, వద్దకు గురుద్పేట్ గ్రామానికి చెందిన రామిల్ల బయ్యక్క(భర్త )మల్లేశ్, వయస్సు 55 సంవత్సరాలు,కుమారుడు కనిపించడం లేదని పిర్యాదు చేశారు. పిర్యాదులో పేర్కొన్న వివరాలు: రామిల్ల బయక్క కుమారుడు,రామిల్ల కృష్ణమూర్తి (తండ్రి) మల్లేశ్, వయస్సు 30 సంవత్సరాలు, గురుద్పేట్ గ్రామానికి చెందినవాడు, 2025ఆగస్టు 4న రాత్రి సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని తెలిపారు. అందువల్ల, ఎవరికైనా పై వ్యక్తి కనిపించినా, లేదా ఉన్నచోటు గురించి సమాచారం తెలిసినా, కౌటాలా పోలీస్ స్టేషన్ (ఫోన్ నంబర్: 8712670543) ను వెంటనే సంప్రదించగలరని ఒక ప్రకటన లో ఎస్సై కౌటాల డి. చంద్రశేఖర్, పెర్కొన్నారు.

## ఎస్సీ బాలికల వసతిగృహం లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి!


జగజంపుల తిరుపతి, పీడీఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి.

**ఆసిఫాబాద్ నవంబర్ 02 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్సి బాలికల వసతి గృహంలో విద్యార్థులతో పిడిఎస్ యు సభ్యత్వ కార్యక్రమం నిర్వహించి అందరిని సంఘంలో చేర్పించడం జరిగింది. అనంతరం సమావేశంలో హాస్టల్లో నెలకొన్న సమస్యలు అనేకంగా ఉన్నాయి. ఇది చలికాలం ప్రారంభం అయినప్పటికీ ఇంతవరకు విద్యార్థులకు చలిని తట్టుకునేలా స్వెటర్లు ఇవ్వలేదు. వారు సామాన్లు పెట్టుకోవడానికి ట్రంక్ పెట్టెలను కూడా గత కొన్ని సంవత్సరాల నుంచి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించడం లేదు. మరియు దోమల నివారణ కోసం ఏ చర్యలను తీసుకోలేదు. కనీసం కిటికీలకు, వెంటి లేటర్ లకు దోమతెరలు లేనటువంటి పరిస్థితి. విద్యార్థులు ప్రొద్దున స్నానం చేయడానికి వేడి నీటి సౌకర్యం కూడా అందుబాటులో లేదు. వేడి నీటికి సంబంధించినటువంటి ప్లాంట్ ఫిట్ చేసినప్పటికీ అది ఉపయోగంలో లేనటువంటి పరిస్థితి ఉంది. కావున తక్షణమే హాస్టల్లో ఉన్నటువంటి తదితర సమస్యలన్నిటిని కూడా పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం నూతన పిడిఎస్యు ఎస్సి బాలికల హాస్టల్ కమిటీని వేసుకోవడం జరిగింది.

పిడిఎస్యు ఎస్సి బాలికల హాస్టల్ నూతన కమిటీ

1) యం. శ్వేత - అధ్యక్షులు
2) ఎస్. నాగిని - ఉపాధ్యక్షులు
3) %ఖ%. పూనమ్ - ప్రధాన కార్యదర్శి
4) కే. ఉమా - సహాయ కార్యదర్శి
5) బి. రాజేశ్వరి - కోశాధికారి లతో పాటుగా కమిటీ సభ్యులు గా మరో ఆరు మందితో కలిపి మొత్తం 11 మందితో హాస్టల్ కమిటీని వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు పట్టణ నాయకులు ఎండి సమీర్ లతో పాటుగా హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.





## విజయనగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్, 2, ప్రజా జ్యోతి :** నిర్మల్ జిల్లా విజయనగర్ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో నూతన కమిటీ ఎన్నుకోన్నరు. కాలనీ అధ్యక్షుడిగా కోరుగంటి సతీష్ రావు, ప్రధాన కార్యదర్శిగా దండి రాజమోహన్, కోశాధికారిగా ముష్కం లక్ష్మణ్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా ఏ చిన్నయ్య, సలహా సభ్యులు గా వేల్పూర్ సాయన్న యాదవ్ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీని అధ్యక్షులను ప్రధాన కార్యదర్శులను సలహా సభ్యులను ఘనంగా సన్మానించరు.

## కోర్టు భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

- నిర్మాణంలో నాణ్యతను పాటించాలి
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్



**బోథ్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ ఆదివారం నిర్మాణంలో ఉన్న బోథ్ కోర్టు భవనాన్ని పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ కోర్టు భవనాన్ని వీలైనంత త్వరగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు బోథ్ కోర్టు న్యాయమూర్తి పి మౌనిక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్ రావు దేశ్ పాండే, సెక్రటరీ పంద్రం శంకర్ అడిషనల్ ఎస్పీ సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఆర్డీఓ స్రవంతి , తహసీల్దార్ సుభాష్ చందర్ , సర్కిల్ ఇన్ స్పెక్టర్ గురుస్వామి , ఏపీపీ శ్రీధర్ న్యాయవాదులు ఆడెపు హరీష్, ఠాకూర్ రూపేందర్ సింగ్, కుమ్మరి విజయ్ కుమార్, చౌహాన్ విక్రమ్ సింగ్, వివేక్ సింగ్, యెట్టం రాములు, ఎన్ బి సి సి, కోర్ట్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## బాలుడి పై శునకాలు దాడి

**సారంగాపూర్ నవంబర్, 02, ప్రజా జ్యోతి :** మండలంలోని బీరవెల్లి గ్రామంలో బాలుడు సయ్యద్ సహాద్ వయస్సు 1.5 సంవత్సరాలు పై శునకాలు విరుచుకుపడి తీవ్ర గాయాలు చేశాయి. తన ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా ఆకస్మాత్తుగా దాడి చేసి ముఖ భాగం, తలపై గాయపరిచాయి. వెంటనే కుటుంబసభ్యులు రక్తస్రావం ఎక్కువ అవుతుండడంతో నిర్మల్ ఆసుపత్రికి



తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలపాగా వెంటనే బాలుడిని హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. గ్రామ ప్రజలు ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ, శునకాలు దాడులు రోజురోజుకి పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

# వద్దంటేవానలు-మండలంలలో అత్యధిక వర్షాపాతం నమోదు

- రైతులను ప్రభుత్వం ఈ సమయంలోనే ఆదుకొని అండగా నిలవాలి.

**బజార్ హత్నూర్,నవంబర్ 2(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో... గత రాత్రి కురిసిన భారీ వర్షం...వద్దంటే వానలు దంచి కొడుతున్నాయి. ఈ వానలతో ఇప్పటికే రైతాంగం పూర్తి దెబ్బ తిన్నది. ప్రభుత్వం పంటలకు అరకొర నష్టపరిహారంలు ప్రక టించి చేతులు దులుపు కొనే స్థితి కనిపిస్తుంది. రబీ పంటలకు కూడా వేళ అయ్యింది. కొంతమంది సొయాబీన్ నాటిన రైతులు, మొక్క జొన్న రైతులు చక చక రబీ సాగుకు సిద్ధం అవుతూ ముందుకు వెళుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని మండలంలలోనే అత్యధిక ముగావర్షం నమోదు అయినది. ఆదివారం ఉదయం 7 గంటల వరకు నమోదైన వర్షపాతం రాష్ట్రంలో 6 వ స్థానంలో ఆదిలాబాద్ జిల్లాఉంది. జిల్లాలోని సిరికొండ మండల కేంద్రం...22.5ఎం ఎం 7 స్థానంలో,ఇచ్చోడ మండల కేంద్రం 20.5 ఎం ఎం 10 స్థానంలో, తలమడుగు మండలం భీంపూర్ లో 17.3 ఎం ఎం 21వ స్థానంలో, బజార్ హత్నూర్ మండల కేంద్రం లో 12.0... 23వ స్థానంలో, గుడిహత్నూర్ మండల కేంద్రంలో..8.8 ఎం ఎం వర్షం... 48వ స్థానంలో, నేరడిగొండ మండల కేంద్రం 3.3 ఎం ఎం...వర్షపాతం నమోదయింది ఆదివారం కూడా ఉదయం చాలా ఉక్క పోతగా ఉంది. ఆకాశం మేఘావృతం అయినది. ఈ రోజు కూడా వర్షం పడుతుందేమో అనిపిస్తుంది. వర్షాలు దంచి కొడుతున్న రైతులు మాత్రం ధైర్యం కోల్పోక రెండో పంట అయిన రబీ కోసం ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఖరీఫ్ పంటలు చేతివచ్చాయి. నోట్లో బుక్క జారినట్టు వర్షాలు దెబ్బల మీదదెబ్బలుకొడుతున్నవి. రైతులకుకూలీల సమస్యకూడా ఉంది. అరకొర కూలీలుఉన్న కారణంగా అటు వచ్చిన పంటలకు డబ్బులు చాలక ఇటు కూలిలకు వారి చేతులలో చిల్లీ గవ్వ లేక బిక్క మొగంతో ఉన్నారు. రైతులు ఖరీఫ్ సీజన్లో నే పంటలు పండించుటకు అధిక పెట్టుబడులను పెట్టారు. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు నష్ట పోయారు. ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా రబీ పంటలకు ఎంత త్వరగా డబ్బులు వేస్తే వారికి కొండంత అండగా ఉంటుంది. పంటలు నష్టపోయిన రైతుల మరొక మారు సర్వే చేసి ఆదుకుంటే రైతులు సంతోషంగా ఉంటారు. దేశాన్ని రక్షణ చేసే సైనికుడు, దేశానికి అన్నం పెట్టె అన్న దాత క్షేమంగా ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుంది. ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లుతారన్న సంగతి అందరికి తెల్సిందే కదా!

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వేగ వంతంలో సెంట్రింగ్ శిక్షకులేదే ప్రముఖపాత్ర

- సెంట్రింగ్ యూనిట్ శిక్షణ ధృవ పత్రాల పంపిణీ
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 2, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ పథకం లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయడంలో సెంట్రల్ యూనిట్ లో శిక్షణ పొందిన శిక్షకులది ముఖ్యపాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గ త ఆరు రోజుల నుంచి జిల్లా కేంద్రంలోని టీటీడీసీలోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో సెం ట్రింగ్ యూనిట్లు శిక్షణ తీసు కుంటున్న స్వయం సహాయక కుటుంబ సభ్యుల స్వయం స హాయక సంఘాల మహిళలకు శిక్షణ పొందిన ధ్రువీకరణ పత్రా లను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి ల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం సాయంత్రం టీటీడీసీలో ట్రైనీ కలెక్టర్ సలోని, పిడి డిఆర్ డిఓ రాథోడ్ రవీందర్, న్యాక్ ఎడి స్వప్న, రాణి తో కలిసి సెంట్రిం గ్ లో శిక్షణ పొందిన వారికి శిక్షణా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ పథకంలో ఇళ్లు ని ర్మించుకుంటున్న లబ్ధిదారులు చాలామంది నిరుపేదలు, పేద లు ఉన్నారని, వారి ఆర్థిక పరి స్థితి, స్తోమతని బట్టి ఆరు లక్ష ల లోపు ఇందిరమ్మ ఇళ్లు ని ర్మాణం అయ్యేలా చూడవలసి న బాధ్యత సెంట్రింగ్ యూనిట్ లో శిక్షణ తీసుకున్న శిక్షకులు బాధ్యత తీసుకోవాలని అన్నా రు. ఇందిరమ్మ పథకంలో ఇళ్లు నిరుపేద లే నిర్మించు కుంటు న్నారని, శిక్షకులు కూడా నిరు పేదలే కాబట్టి ఒకరికి ఒకరు అ ర్థం చేసుకొని నీతి నిజాయితీ నిబద్దతతో ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణంలో వేగవంతం చేసి ని రుపేదల జీవితాలలో వెలుగు నింపాలని కోరారు. ఇళ్లు నిర్మిం చి ఇస్తే లబ్ధిదారులు పేదవారు




జీవితాంతం ఎల్లప్పుడు మీకు రుణపడి గుర్తించుకుంటారని అన్నారు. శిక్షణ పొందిన శిక్షకు లకు జిల్లాలోని అన్ని మండలా లలో ఎంపీడీవోల ద్వారా మొ దటి ప్రధానేత ఇప్పిస్తామని భ రోసా ఇచ్చారు. నూతన సెం ట్రింగ్ యూనిట్ పెట్టుకోవడాని కి బ్యాంకు లింకేజి, ముద్రా రు ణాలు, పి ఎంఈజిపి పథకాల లో రుణాలు మంజూరు చేయ డానికి తన వంతు సహాయ స హకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను ట్రై ని కలెక్టర్ సలోనిని పిడి డిఆర్డి ఓ రాథోడ్ రవీందర్ న్యాక్ ఎడి స్వప్నా రాణి పుష్పగుచ్చం అం దించి స్వాగతం పలికారు. అ నంతరం శిక్షణ పొందిన శిక్షకు లకు జిల్లా కలెక్టర్ రాజీర్షి షా పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్ న్యాక ఏడి స్వప్న రాణి తో కలిసి శిక్షణ ధ్రువీకరణ పత్రాల ను అందజేశారు. అనంతరం శిక్షణ పొందిన శిక్షకులతో గ్రూ ప్ పోటోదిగారు. అనంతరం శిక్షణ పొందిన శిక్షకులు జిల్లా కలెక్టర్. రాజీర్ షా ను పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాన్ ఫామ్ డిపి ఎం వెంకట్ సాయి ప్రసాద్, ఫా మ్ ఏపిఎం రాపల్లివారి స్వా మి, ఎస్ వి ఈ పి ఎపి యం మాధవరావు, న్యాక్ ట్రైనింగ్ మాస్టర్ పీ మహేష్ రామ్, నా రాయణ, రమేష్, దీపక్, శిక్షణ పొందిన మహిళలు వారి కు టుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించిన ఎంపీ నగేష్





**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1, (ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి కీ. శే. తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో శనివారం అదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గో డం నగేష్ హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి హరీష్ రావు ని పరామర్శించారు. ముందుగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అ నంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్య క్తం చేశారు. అనంతరం కు టుంబ సభ్యులతో పాటు హరీ ష్ రావుని పరామర్శించారు.

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మె ల్యే తన్నీరు హరీశ్ రావు తం డ్రి సత్యనారాయణరావు, ఇటీ వల మృతి చెందిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, క మీషన్ సభ్యురాలు కుస్రం నీ లాదేవి, రాష్ట్ర మహిళ కమిష న్ సభ్యురాలు కుంరం ఈశ్వరి బాయి లు శనివారం మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే త న్నీరు హరీష్ రావుని పరామర్శించారు. హైదరాబాద్ లోని మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు నివాసంలో సత్యనారాయణ రావు చిత్రప టానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. వీరి వెంట బిఆర్ఎస్ నాయకులు సర్వే సోంబాయి,పెందూర్ లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నా రు.



# 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరిన పీచర ఎంపీటీసీ బుర్రి భూమన్న

**లక్ష్మణ చాంద, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని పీచర గ్రామ మాజీ ఎంపీటీసీ బుర్రి భూమన్న బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం రోజున నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో 50 మంది గ్రామ యువకులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నానని బుర్రి భూమన్న అన్నారు.శ్రీహరి రావు మాట్లాడుతూ ారాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతు నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెల్లి ప్రతి పేద కుటుంబాల వరకు పార్టీ పథకాలను చేరవేయాలని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తుందని ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చి పేదవాడి పక్షాన నిలుస్తుందని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు పెన్షన్ పెంపు,



రైతులకు 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసి రైతు పక్షపాతి ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. ధనుకులే కాదు పేదవారు కూడా ఆత్మగౌరంతో సన్నబియ్యం తినాలని ఉచిత సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదల కళ్లలో ఆనందం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వద్నాల రాజేశ్వర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొంద్రు నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, మాజీ డైరెక్టర్ గురాల లింగారెడ్డి, ఆత్మ డైరెక్టర్ కిరణ్ ఠాగూర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంటాక్ట్ పద్ధతిన "భవిత కేంద్రం "లో ఆయా ఉద్యోగంకై దరఖాస్తుల ఆహ్వానం.

**బజార్ హత్నూర్, నవంబర్ 1(ప్రజా జ్యోతి ):** బజార్ హత్నూర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల బాలబాలికల కోసం కొనసాగుతున్న "భవిత కేంద్రం "లో ఆయా ఉద్యోగం ఒకటి కాలి ఉందని బజార్ హత్నూర్ మండల విద్యా వనరుల కేంద్రం అధికారి బి. రాంకిషన్ శనివారం రోజు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఉద్యోగం కాంటాక్ట్ ప్రాతిపదికన ఢఉంటుందని అన్నారు. 10 వ తరగతి ఉత్తీర్నులై ఉండి, 20 నుంచి 36 సంవత్సరాల మధ్య వయస్సుగలమహిళాఅభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు వారి ఆధార్ కార్డు, పదవ తరగతి మార్కుల మెమోరాండం, బ్యాంకు ఖాతా పుస్తకంల నిజప్రతులు, ఇటీవల దిగిన రెండు పాస్ ఫొటో సైజ్ ఫొటో లతో వచ్చి స్థానిక ఎంఈఓ కార్యాలయంలో అందజేయా లని తెలిపారు. ఈ దరఖాస్తు లను ఈ నెల 10 వ తేదిన, ఆలోగా కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా బజార్ హత్నూర్ ఉన్నత పాఠశాల ప్రధాన ఆచార్యులు జే. భూమన్న కూడా ఉన్నారు.

# సుర్జాపూర్ పోస్ట్ కార్యాలయంలా ఆధార్ సెంటర్



**ఖానాపూర్ నవంబర్ 2( ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో గల పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు నిర్మల్ సబ్ డివిజనల్ అధికారి సందీప్ ఒకే ప్రకటనలో తెలిపారు. తాత్కాలికంగా సోమవారం నుంచి 3రోజుల పాటు ఆధార్ కేంద్రం ను ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇందులో అన్ని రకాల పింఛన్ దారులతో పాటు, ఇతరత్ర కు సంబంధించి ఆదర్లో ఉన్న తప్పులను కూడా స్థానిక ప్రజలు, మండల వాసులు సద్వినియోగం చేసుకువాలని సందీప్ తెలిపారు. మండల వాసులు,పట్టణ వాసులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలని ప్రకటనలో కోరారు

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**64 వాహనాల సీజ్**



**ఖానాపూర్ నవంబర్ 2 (ప్రజా జ్యోతిప్రజా):** నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో మైనర్ డ్రైవింగ్ లపై తనిఖీలు చేయడం జరుగుతుందని ఏ ఎస్ పి రాజేష్ మీనన్ తెలిపారు ఈ మేరకు ఖానాపూర్ కడెం పెంబి దాస్తురా బాద్ మండలతో పాటు మామడ లక్ష్మణ్ చందా నిర్మల్ రూరల్ మండలాల్లో విస్తృత తనిఖీలు ఆయా స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో పాటు సిబ్బంది తనిఖీలు చేసి 64 వాహనాలను సీజ్ చేశారన్నారు అయితే చట్ట విరుద్ధంగా ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వయస్సు మీరని మైనర్లు వాహనాలు నడపడం నేరమని వీరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రత్యేక తనికెల్లో భాగంగా సీజ్ చేసిన వాహనాలతో పాటు మైనర్ పేరెంట్స్ తో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించినట్లు తెలిపారు పెండింగ్ లో ఉన్న 45 వాహనాలకు సంబంధించిన 11వెల 295 రూపాయల విలువగల చలాన్ ల వసూలు చేశామన్నారు



# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం





## పోటెత్తిన భక్తజనం మహా అన్నదానం

**ఖానాపూర్ నవంబర్ 2( ప్రజా జ్యోతి):** వెంకటాద్రి సమస్థానం బ్రహ్మండే నాస్తికించిన వెంకటేశ సమోదే వో నభూతో నా భవిష్యతి పవిత్ర ఉత్తర వాహిని నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో నీ పద్మావతి నగర్ లో భక్తాదులచే 41 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ప్రాంత కాలం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గరుడునికి ప్రత్యేక పూజలు చేసి గరుడ ముద్దాలను ప్రదర్శించి సంతానం కానీ ఆడపడుచులకు ముద్దలను బహుకరించారు ఆలయ వేద పండితులు శ్రీమాన్ చక్రపాణి వాసుదేవ చార్యుల సమక్షంలో అర్చకులు నరసింహమూర్తి సహా ప్రసన్న ఆంజనేయ ఆలయ అర్చకులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆధ్వర్యంలో మధ్యాహ్నం స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలతో పాటు ఇతర భక్తులు పాల్గొనగా ఆలయం భక్తుల సందడితో పోటెత్తింది స్వామి వారి కళ్యాణ అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించింది కళ్యాణం సందర్భంగా ఎదురుకోళ్లు కార్యక్రమంలో భాగంగా ఊరేగింపుగా స్వామి వారి తలంబ్రాలను మేళతాళలతో ఆలయ ప్రాంగణానికి తీసుకురాగా భక్త దంపతులు కూర్చొని లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణాన్ని కన్నుల కింపుగా చేస్తూ స్వామివారి అమ్మవారి వృత్తాంతాన్ని భక్తులకు బోధించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అడ్డగట్ల రాజన్న నిమ్మల రమేష్ ఉపాధ్యక్షులు తుమ్మనపల్లి లక్ష్మణ్ నడవట్ల రమేష్ పేలాల భీమన్న చైతన్య తిరుపతి రాము సుధాకర్ సాంబార్ ఎల్లప్ప అంజయ్య సింగ్ ప్రవీణ్ లతోపాటు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పట్టణవాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా చూసి తీర్థప్రసాదాలను స్వీకరించి పునీతులయ్యారు

# గిరిజన విప్లవ వీరుడు వెడ్మ రా ము ఆశయాలను కొనసాగిద్దాం

- ఆదివాసి బిర్డుగోండు తోటి సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు మర్సు కోల తిరుపతి
- ఇచ్చోడ లో ఘణంగా వెడ్మ రాము వర్ధంతి



**ఇచ్చోడ, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** గిరిజన విప్లవ వీరుడు, గిరి ర త్న కీ.శే. వెడ్మ రాము ఆశ యా లను కొనసాగిద్దాం అని ఆది వాసి బిర్డ్ గోండ్ రాష్ట్ర అధ్యక్షు డు మర్సు కోల తిరుపతి, తు డుందెబ్బ బోథ్ డివిజన్ అధ్య క్షుడు ఆత్రం మహేందర్ పిలు పు నిచ్చారు. గిరిజన విప్లవ వీ రుడు వెడ్మ రాము 38 వ వర్ధం తిని ఇచ్చోడలోని వెడ్మ రాము చౌక్ వద్ద ఆదివాసి సంస్కృతి - సాంప్ర దాయాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పటేల్, దేవరి, మహజన్ మహిళలు, యువ కులు,ఆదివాసి సంఘాల స భ్యులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి బి ర్డ్ గోండ్ తోటి సంఘం రాష్ట్ర అ ధ్యక్షులు మర్సుకోల తిరుపతి మాట్లాడుతూ విప్లవ వీరుడు వెడ్మ రాము ఆశయాలను కొన సాగించాలని, గిరిజనులకు వి ద్య, వైద్యం, ఉపాధి అవకాశా లను కల్పించాలని, వారి హ క్కుల ను కాపాడాలని, అంతరి స్తున్న తెగలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లపై ఉందని అన్నారు. ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మర్సుకోల తిరుపతి తో పా టు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొడసం శ్రీనివాస్, జిల్లా అధ్య క్షులు నైతంశేఖర్, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడప నాగేష్,డివిజన్ అధ్యక్షులు అత్రం మహేందర్, చాహటి పవన్, రాష్ట్ర కార్యదర్శి, సంగెం రమేష్ నాయక్ పోడ్ సంఘం, వెడ్మ విజయ్, ప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్ చహ్కటి రవి సింగర్, కాత్లే విఠల్ రాయి సెంటర్ స భ్యులు, వెడ్మ మారుతి, కుమ్ర మెతిరాం, లవన్, రమేష్ ఏ ఎ స్ ఐ, పెంధూర్ తులసీ రాం, సిడం మురళీ కృష్ణ, పైకుపటేల్, గణపతి, సంతోష్, తొడసం రాములు, భీంరావు, పలువురు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# రాజ్ గౌడ్ సేవా సమితి జిల్లా కార్యవర్గం

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరా వు ఆదేశాల మేరకు ఆదిలాబా ద్ జిల్లా కొమరం భీం భవన్ పి ట్టలవాడలో ఆదివారం ప్రత్యే క సమావేశం ఏర్పాటు చేశా రు. ఇందులో ఆదిలాబాద్ జి ల్లా రాజ్ గోండ్ సేవా సమితి నూతన జిల్లా కమిటీనీ రాష్ట్ర, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జి ల్లా గౌరవ అధ్యక్షులుగా ఆత్రం గంగాధర్ రాజ, జిల్లా అధ్యక్షు లుగా కుమ్రజంగు పటేల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెడ్మ కొ ద్దు పటేల్,ప్రధాన కార్యదర్శిగా గే డం నిరంజన్, ఉపాధ్యక్షులు గా కుమ్రరాజు, సోయం రాందా స్, కోశాధికారిగా అర్క శేషారా వు, సంయుక్త కార్యదర్శిగా చి క్కడ్కర్ జనార్ధన్, నైతంశేఖర్, ప్రచార కార్యదర్శిగా గుడిపల్లి భీమన్న,సంస్కృత కార్యదర్శి గా ఆత్రం గోవిందరావు, మరప పురుషోత్తం, కార్యవర్గ సభ్య లుగా కొడపభీమ్ రావు, పర్చకి ఆనందరావు, కొడప రాధాబా యి, కుమ్రలక్ష్మీబాయి, ముకు డే విష్ణు, సలహాదారులుగా కొ డప సోనేరావు ఏక గ్రీవంగా ఎ న్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం వి షంరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు షెడ్మకి ఆనందరావు, రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు మెస్రం హన్ను పటేల్ , ఉట్నూర్ డివిజన్ గౌర వ అధ్యక్షులు పూర్క గజనం ద్, ఉట్నూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మడావి బాలాజీ, ఉ ట్నూర్ మండల అధ్యక్షులు ఆ త్రం వెంకట్ తదితరులు పాల్గొ న్నారు.





# మహిళా సాధికారత దిశగా సే వాగ్రం శిక్షణ శిబిరంలో పాల్గొ న్న ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2, (ప్రజా జ్యోతి):** మహారాష్ట్ర రాష్ట్రంలోని వార్ధా జిల్లాలోని సేవాగ్రం మహాత్మా గాంధీ ఆశ్రమంలో మహిళా శక్తీ కరణపై, సామాజిక అంశాలపై ఐదు రోజులపాటు జరిగిన ప్ర త్యేక శిక్షణ శిబిరంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సు గుణక్క పాల్గొన్నారు. తెలంగా ణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఆ ధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో మహారా ష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, జార?ండ్, బీహార్, మణిపూర్ తదితర రాష్ట్రాల నుండి ప్రముఖ మహిళా నా యకులు పాల్గొన్నారు. సామా జికంగా, ఆర్థికంగా, రాజకీయం గా మహిళలు ఎదగటానికి గాంధీ ఆశయాలను ఆధారం గా తీసుకొని రూపొందించిన ఈ శిక్షణ తరగతులు ఎంతో ప్రేరణాత్మకంగా, మార్గదర్శ కం గా ఉన్నాయని ఆత్రం సుగుణ క్క తెలిపారు.తాజా సామాజిక సవాళ్లు, మహిళలు ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యలు, లిం గ సమానత్వం, స్వయం సమృ ద్ధి, నాయకత్వ నైపుణ్యాల అ భివృద్ధి వంటి అంశాలపై నిపు ణులు, సామాజిక కార్యకర్తలు విలువైన సూచనలు ఇచ్చారని పేర్కొన్నారు.

# నవంబర్ 4న ఖానాపూర్‌లో కోతుల నివారణకు ర్యాలీ

**ఖానాపూర్ నవంబర్ 2(ప్రజా జ్యోతి ):** విచ్చలవిడిగా పట్టణాల్లో కోతులు సంచరిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్న దృశ్య కోతులను నివారించాలంటూ ఖానాపూర్ పట్టణంలో నవంబర్ 4న శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కోతుల నివారణ ఉద్యమ సమితి సభ్యులు అమంద శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు గత పది రోజులు క్రితం నిర్వహించిన సమావేశానికి స్పందించిన పట్టణవాసులంతా తిరిగి నాలుగో రోజున ఏకమై శాంతియుత ర్యాలీ నిర్వహించి కోతలు నివారించేంతవరకు అధికారుల పై శాంతియుతంగా ఒత్తడి కల్పించి రాష్ట్ర ప్రభుత్వానికి చేరే విధంగా ఈ సమస్య పైన పోరాటం సాగించాలని ఈ కార్యక్రమాన్ని వివిధ రకాల కు వివిధ సమస్యలకు ఉపయోగించకుండా ప్రాణాలు హరిస్తూ పట్టణంలో అలజడలు సృష్టిస్తున్న కోతులను అరికట్టేందుకు ఉద్యమం ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని అమంద శంకర్ ప్రకటనలో అన్నారు

# పశు పోషణ పై దృష్టి సారించాలి

**బోథ్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -పిప్పల్ దరి గ్రామంలో ఆదివారం పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులకు ఆవులకు విడదీయరాని అనుబంధం ఉంటుందని, రైతులు పశు పోషణ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. అలాగే పశు సంపద సమృద్ధిగా ఉంటేనే పంటలు బాగా పండుతాయి అని ఈ సందర్భంగాతెలియజేశారు. దీనికి మంచి ఉదాహరణ జై జవాన్ జై కిసాన్ దేశానికి అన్నం పెట్టేది రైతు కాబట్టి రైతుకు వ్యవసాయంలో సహాయం చేసే పశువులకు వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు ఏ. బాలు రైతులకు పశువులకు రోగాలు రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. తదనంతరం ఆయన తెలుపుతూ పశువులకు మురుగు నీరు తాగించకూడదని దీని ద్వారా పశువులు రోగాల బారిన పడతాయని, వివరించారు ప్రధానంగా చలికాలంలో గాలికుంటు వ్యాధి వస్తుందని దీని నివారణకు టీకాలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వంద గొర్లకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు, పశువులకు, మేకలకు రోగ నిరోధక టీకాలు నాటు కోళ్లకు రోగాలు రాకుండా మందులను పంపిణీ చేసినట్లుగా తెలిపారు.

# కంజర్ లో ఘనంగా మహాలక్ష్మి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**లక్ష్మణ చాంద, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** మండలంలోని కంజర్ గ్రామంలో ఆదివారం రోజున మహా లక్ష్మి, ముత్యాలమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఇక్కడి ఆలయాలలో ఉన్న విగ్రహాలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించి ఆలయ పవిత్రతకు,ప్రాణ ప్రతిష్టకు బంగం కలిగించినందున ఇక్కడ నూతన విగ్రహం ప్రతిష్టాపన చోటుచేసుకుంది. ఈ ప్రతిష్టాపన కార్యక్రమ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో గ్రామస్తులు భక్తి శ్రద్దలతో పూజలలో పాల్గొన్నారు. దేవత ఆలయాలముందు పోతరాజులు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ప్రతిష్టాపన కార్యక్రమానికి బంధువులు,స్నేహితుల రాకతో గ్రామమంతా సందడిగా నెలకొంది. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల లక్ష్మారెడ్డి,ముద్దం రాజారెడ్డి,మోహన్ రెడ్డి,విడిసి సబ్యులు,మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరి పాలన నచ్చి బీజేపీ నుండి కాంగ్రెస్ లో పలు చేరికలు

**లక్ష్మణ చాంద, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న పరిపాలన నచ్చి ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. ఆదివారం రోజున లక్ష్మణచాంద మండల కేంద్రానికి చెందిన బీజేపీ నేతలు లక్కల దినేష్, నాయిడి రవి, ఆధ్వర్యంలో యువకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. వారికి శ్రీహరి రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను పరిష్కరించే విధానాన్ని చూసి కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, మాజీ మండల అధ్యక్షులు కొంద్ర నరేష్ రెడ్డి, నగేష్, ఓస రాజేశ్వర్ ప్రతాపరెడ్డి కల్లెడ భూమన్న, మైనారిటీ నాయకులు అస్గర్ ఆత్మ డైరెక్టర్ లు, కిరణ్ ఠాకూర్,సమ్మెట రవి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ పథ సంచలనంలో ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చే సుకున్న సందర్భంగా ఆదివా రం ఆదిలాబాద్ డైట్ మైదానం లో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు పథ సంచలనం కార్యక్రమం ఏ ర్పాటు చేశారు. ఈ సందర్భం గా పట్టణంలో పథ సంచలనం ర్యాలీ నిర్వహించారు. డైట్ మైదానం నుంచి ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక్ చౌక్, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్, నేతాజీ చౌక్ ల మీదుగా పద సంచలనం చేస్తూ తిరిగి డైట్ గ్రౌండ్ కు చేరుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ తో పాటు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానందం, ప్రముఖ వక్త, తెలంగాణ ప్రాంత సేవా ప్ర ముఖ్ బల వత్రి గణేష్, విభాగ్ సంఘచాలక్ నిమ్మల ప్రతాప్ రెడ్డి, నగర సంఘ చాలక్ నూతుల కళ్యాణ్ రెడ్డి, ఇందూర్ వి భాగ్ కార్యవాహ దిగంబర్, జి. గోష్ తో పాటు రాష్ట్రీయ స్వ యం సేవకులు, పలువురు బి జె పి పార్టీ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నా రు.



# మాజీ మార్కెట్ చైర్పర్సన్ ని పరామర్శించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** అనారోగ్యం నుండి కోలుకొని ఇంటికి చేరుకున్న ఆసిఫాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్ ప ర్సన్ పర్లపెల్లి వనజ ని ఆదివా రం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పరామర్శించారు. రెబ్బన పట్టణం లోని లోని వారి నివా సానికి వెళ్లి పరామర్శించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలు సుకొని, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ సంజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పో టు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తోట లక్ష్మణ్, మాజీ వైస్ ఎంపి పి గజ్జల సత్తన్న, బిఆర్ఎస్ పా ర్టీ నాయకులు పంబాల శ్రీనివా స్, కుమ్మరి మల్లేష్, వేగాళ్ళ కృ ష్ణ, అక్కేవార్ దయాకర్, ఆరా వేణి వెంకటేష్, పోతురాజుల భీమేష్, రవీందర్ గౌడ్, రవీంద ర్, బానోత్ అరవింద్, గజ్జల సత్తయ్య, సీతారామ్, నాయ కులు పాల్గొన్నారు.



# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**బోథ్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని మైసమ్మ కాలనీకి చెందిన సంగెపు సాయికుమార్ అనే వ్యక్తి శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఆదివారం ఒక ప్రకటనలో ఎస్సై శ్రీ సాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై వివరాలను తెలుపుతూ మోకాళ్ళ నొప్పిని భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలిపారు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



# రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా కార్యవర్గం

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరా వు ఆదేశాల మేరకు ఆదిలాబా ద్ జిల్లా కొమరం భీం భవన్ పి ట్టలవాడలో ఆదివారం ప్రత్యే క సమావేశం ఏర్పాటు చేశా రు. ఇందులో ఆదిలాబాద్ జి ల్లా రాజ్ గోండ్ సేవా సమితి నూతన జిల్లా కమిటీనీ రాష్ట్ర, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జి ల్లా గౌరవ అధ్యక్షులుగా ఆత్రం గంగాధర్ రాజ, జిల్లా అధ్యక్షు లుగా కుమ్రంజంగు పటేల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెడ్మ కొ ద్దు పటేల్,ప్రధాన కార్యదర్శిగా గే డం నిరంజన్, ఉపాధ్యక్షులు గా కుమ్రంరాజు, సోయం రాందా స్, కోశాధికారిగా అర్క శేషారా వు, సంయుక్త కార్యదర్శిగా చి క్కడ్గర్ జనార్దన్, నైతంశేఖర్, ప్రచార కార్యదర్శిగా గుడిపల్లి భీమన్న,సంస్కృత కార్యదర్శి గా ఆత్రం గోవిందరావు, మరప పురుషోత్తం, కార్యవర్గ సభ్యు లుగా కొడపభీమ్ రావు, పర్చకి ఆనందరావు, కొడప రాధాబా యి, కుమ్రంలక్ష్మీబాయి, ముకు దే విష్ణు, సలహాదారులుగా కొ డప సోనేరావు ఏక గ్రీవంగా ఎ న్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం వి షంరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు షెడ్మకి ఆనందరావు, రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు మెస్రం హన్ను పటేల్ , ఉట్నూర్ డివిజన్ గౌర వ అధ్యక్షులు పూర్క గజనంద్, ఉట్నూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మడావి బాలాజీ, ఉ ట్నూర్ మండల అధ్యక్షులు ఆ త్రం వెంకటే తదితరులు పాల్గొ న్నారు.

# నన్ను బ్రతికించండి బ్రెయిన్ ట్యూమర్ తో చావు బతుకుల్లో ఉన్న చిన్నారి చిన్మయ

**కడెం, నవంబర్ 2 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సొదరపు నరేష్ బికవిత లకు ఇద్దరు పిల్లలు,వీరిది నిరుపేద కుటుంబం కావడంతో బ్రతుకుదెరువుకి ముంబయి వెళ్లి నరేష్ రోజు వారి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంతలోనే ఆ కుటుంబాన్ని ఒక్కసారిగా చీకటి కమ్మేసింది. ఏడు సంవత్సరాల పాపకి అనారోగ్యం ఎదురైంది అల్లారు ముద్దుగా ఆడుతున్న పాపకు అనారోగ్యం పాలవడం చికిత్సకు 12 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని తెలియడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తూ దాతల చేయూత కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే నరేష్ పెద్ద కూతురు చిన్మయి బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని రెయిన్బో హాస్పిటల్లో చికిత్స పొందుతుంది వ్యాధి నయం కావడం కోసం సుమారుగా 12 లక్షల వరకు ఖర్చు అవడంతో నరేష్ కుటుంబం దాతల సాయం కోసం ఎదురుచూస్తుంది. చిన్నారి ఆరోగ్యం మెరుగుపరడానికి దాతలు ముందుకు వచ్చి వారికి సాయం అందించాలని కోరుతున్నారు సాయం ఆర్థిక సాయం చేయదలచిన వారు 9493749430 కి ఫోన్ పే లేదా గూగుల్ పే చేయగలరు అని వారు కోరుతున్నారు.



# వయోవృద్ధులు ఆరోగ్య జాగ్ర త్తలు పాటించాలి

**ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా**




**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 2, (ప్రజా జ్యోతి):** పట్టణంలోని జిల్లా వయోవృ ద్ధుల సమాఖ్య కార్యాలయం లో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా పా ల్గొన్నారు. ఉచిత ఆరోగ్య శిబి రం శ్రీకృష్ణ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ క్రాంతి కుమార్ఎండి, ఫిజీషియన్), డాక్టర్ రజిత (ఎ%ా%, గైనకాలజిస్ట్) ఆధ్వర్యంలో నిర్వహించారు. వయోవృద్ధులకు షుగర్, బ్లడ్ ప్రెషర్ తదితర ఆరోగ్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరానికి వయోవృద్ధుల సమాఖ్య అధ్యక్షులు డా. దేవదాసు దేశ్ పాండే అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ, వయోవృద్ధులు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పెద్దవాళ్లు ప్రతి ఇంటికి ధైర్యం, ఆధారం. పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల ప్రేమ, పర్యవేక్షణతో ఉండి వారికి ఎల్లప్పుడూ అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సీనియర్ సిటిజన్ల సమాఖ్య సభ్యులు ఎం. గంగాధర్, రామ్ కులకర్ణి, పళ్ళ సత్యనారాయణ, కే. శివన్న, నీలా కిషన్, భాస్కర్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో ఇసుక దోపిడీ

అధిక ధరలకు విక్ర యించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఏమాత్రం అను మతులు లేకుండా ఇసుకను పె ద్ద మొత్తంలో తరలిస్తున్నారు. ముఖ్యంగా టైగర్ జోన్ అటవీ ప్రాంతం నుండి పెద్ద మొత్తంలో ఈ ఇసుక అక్రమంగా తరలిపో తోంది. ఇచ్చోడ మండలం సిరి చెల్మ టైగర్ జోన్ అటవీ ప్రాం తంలో ఉన్న వాగులు, వంకల నుంచి ఇసుకను తవ్వుతూ అ క్రమార్కులు పెద్ద మొత్తంలో త రలిస్తున్నారు. ప్రతి రోజు ఒక సిరిచెల్మ టైగర్ జోన్ అటవీ అ రేంజ్ పరిధి నుంచి దాదాపు 40 నుంచి 50 ట్రాక్టర్ల వరకు ఇ సుక తరిలిపోతున్నట్లు తెలు స్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణం కోసం ఇసుక కావాలని గుత్తే దారులు, ఇళ్ల లబ్ధిదారు లు మొర పెట్టుకోగా జిల్లా కలెక్ట ర్ స్పందించి ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణం కోసం స్థానికంగా వన రులను ఎంచుకోవాలని ఎంపీ డీవోలకు ఆదేశాలు జారీ చేశా రు. ఈ మేరకు ఇచ్చోడ మండ లంలోని బాబ్జిపేట్ గ్రామ సమీ పంలో ఉన్న కడెం వాగు ఇసుక ను పాయింట్ గా చూపించా రు. అక్కడి నుండి ఇందిరమ్మ ఇళ్ళకు తెచ్చుకోవాలని అను మతులు ఇవ్వగాగుత్తేదారులు ట్రాక్టర్ యజమానులు పెద్ద ఎ త్తున అక్రమాలకు పాల్పడు తూ అటవీ ప్రాంతం నుంచి ఇ సుకను తరలిస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న వాగుల నుం చి ఇసుకను తవ్వుతూ పెద్ద మొత్తంలో తరలిస్తున్నారు. బయట అధిక ధరలకు విక్ర యిం చుకుంటున్నారు. ఇందిర మ్మ ఇళ్ల కు ఇసుక అతి చౌక ధరల కు ఇవ్వాల్సి ఉండగా అటవీశాఖ అధికారుల కళ్లు గప్పి ఈ ఇసుకను అటవీ ప్రాం తం నుంచి తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలు స్తోంది. ఇందిరమ్మ ఇళ్ల ముసు గులో ఈ అక్రమ దందాకు ఎగ బడుతున్నారు. అటవీశాఖ అ ధికారులు ఈ ఇసుకను అడ్డు కోగా అనుమతి ఉందని ఇంది రమ్మ ఇళ్ల కూపన్లు చూపిస్తు న్నారు. ఇందిరమ్మ ఇళ్ల కు ఇ సుక చూపించింది ఒకచోట అ యితే ఇసుకను తరలించే ది మరోచోటు నుంచి తవ్వుతూ ర వాణా చేసుకుంటున్నారు దా దాపు రూ 10 వేల నుంచి 20 వేల వరకు ఒక్కో ట్రాక్టర్ చొ ప్పున ఇసుకను బ్లాక్ మార్కె ట్లో విక్రయిస్తున్నారు. ఈ ప్రాం తంలో ఇసుకకు చాలా డిమాం డ్ ఉంది. ఇసుక కొరతను ఆసరాగా చేసుకొని వ్యాపారస్తులు గుర్తుదారులు పెద్ద మొత్తంలో టైగర్ జోన్ అటవీ ప్రాంతం నుంచి నవ్వుతూ ఇందిరమ్మ కూపన్లను చూపిస్తూ బ్లాక్ మార్కెట్లో విక్రయించు కుంటూ ఇది గ్రహించిన అటవీశాఖ అధికారులు తనిఖీలు చేసి అటవీ ప్రాంతం నుంచి తరలి స్తున్న ఇసుక ట్రాక్టర్లను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇచ్చోడ లోని టైగర్ జోన్ అట వీ శాఖ అధికారులు దాదాపు 20 ట్రాక్టర్లను రెండు జెసిబి ల ను తమ కష్టడిలోకి తీసుకొని విచారణ జరుగుతున్నట్లు తె లుస్తోంది.

## టోంకిని గ్రామానికి చెందిన హివర్కర్ శ్రవణ్ కు ఎంబీబీఎస్‌లో సీటు!

**సిర్పూర్ (టి) నవంబర్ 2, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండలం టోకిని గ్రామానికి చెందిన సాధారణ రైతు హివర్కర్ సాగర్ తన ఉన్నత విద్య వంతులను చేయాలనే సదుద్దేశం పట్టుదల ఉంటే కానీ లేదని భావనతో తన కుమారుడు హివర్కార్ శ్రవణ్ ను బాగా చది వించారు.శ్రవణ్ ఇటీవల వెలువ డిన నీట్ ఫలితాల్లో ఎంబీబీఎస్ సీటు సాధించి సత్తా చాటడంతో ఎంబిబిఎస్ లో సీటు దక్కడంతో చాలా ఆనందంగా ఉందని తల్లి దండ్రులు సాగర్ సుజాత అన్నా రు. ఈ సందర్భంగా సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వారి ఇంటికి చేరుకొని శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఎంబి బిఎస్ లో సత్తా చాటించి సీటు కైవాసం చేసుకున్న హివర్కర్ శ్రవణ్ కు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అభినందించి స్వీట్లు తినిపించి శాలువాతో సన్మానించి పూలదండతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ! సిర్పూర్ నియోజకవర్గ విద్యార్థు లు ఉన్నత విద్యను అభ్యసించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని వారు కోరారు.సాగర్ కుమారునికి మెడిసిన్ సీటు రావడంసంతోషంగా ఉందని మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి) మాజీ సర్పంచ్ ఖిజార్ హుస్సేన్, మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రం, నాయకులు పిప్రే రాందాస్, బొర్కుట్ మోహన్, ఇఫ్పత్ హుస్సేన్, పిప్రే నిరేష్ తదితరులు పాల్గొన్నారు.





## రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరా వుని కలిసిన జిల్లా నూతన జి ల్లా నూతన కమిటీ సభ్యులు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమరం భీం భవన్ పిట్లలవాడ లో రాజ్ గోండ్ సేవ సమితి ఆ దిలాబాద్ జిల్లా నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఆత్రం గంగాధర్ రాజు, జిల్లా అధ్యక్షు లుగా కుమ్రం జంగు పటేల్ లను ఎన్నుకున్నారు. దింతో రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్య క్షులు సోయం బాపూరావుని కలిసి సన్మానించారు. అనంత రం సోయం బాపూరావు నూతన జిల్లా కార్యవర్గాన్ని శాలు వాతో సన్మానించారు. కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సే ద్మకి ఆనంద్ రావు, జిల్లా వ ర్కింగ్ ప్రెసిడెంట్ వెడ్మ కొద్దు ప టేల్, ప్రధాన కార్యదర్శి గెడం నిరంజన్, ఉపాధ్యక్షులు కుమ్రా రాజు, సోయం రాందాస్, కోశా ధికారి అర్క శేషారావు, సం యుక్త కార్యదర్శి చిక్కడ్యర్ జనార్దన్, నైతం శేఖర్ ప్రచార కార్యదర్శి గుడిపల్లి భీమన్న, సంస్కృతీ కార్యదర్శి ఆత్రం గో విందరావు, మరప పురుషో త్తం, సభ్యులు కొడప భీమ్ రా వు, పర్చాకి ఆనందరావు, కొడ ప రాధాబాయి, కుమ్రలక్ష్మీబా యి, ముకుడే విష్ణు, జిల్లా సల హాదారులుకొడప సోనేరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మం గం విషంరావు, రాష్ట్ర కార్యవ ర్గ సభ్యులు మెస్రం హన్ను ప టేల్ , ఉట్నూర్ డివిజన్ గౌరవ అధ్యక్షులు పూర్క గజనంద్, ఉట్నూర్ డివిజన్ ప్రధాన కా ర్యదర్శి మడావి బాలాజీ, ఉ ట్నూర్ మండల అధ్యక్షులు ఆత్రం వెంకట్ తదితరులు పా ల్గొన్నారు.

## ఐపిఎస్ అధికారిని సత్కరించి న సాజిద్ ఖాన్



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వాస్తవ్యు లైన ఎస్. శ్రీనివాస్ ఐపిఎస్ గా పదోన్నతి పొంది మొదటి సారి గా జిల్లా కేంద్రానికి వచ్చిన సం దర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ డీసీసీ అ ధ్యక్షులు సాజిద్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా శ్రీనివాస్ ను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

